రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్ల ఘన స్వాగతం



2 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 08 జులై, 2025 | పేజీలు : 08

# హుస్నాబాద్ క్రీడలకు, చదువులకు కేంద్రంగా ఎదగాలి

## మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్‌గౌడు



**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గంను క్రీడలకు, చదువులకు కేంద్రాంగా ఎదగాలని అందుకు నెను ఏమీ చేయాలి మీరు ఎలా ముందుకెల్లాలి అలోచనతో హుస్నాబాద్‌ను క్రీడల కేంద్రంగా తయారు చెద్దామని తెలంగాణ ప్రభుత్వం విద్యాకు, క్రీడలకు అధిక ప్రాదాన్యత ఇస్తుందని అందకు క్రీడల కోసం 800 వందల కోట్లు కేటాయించిందని తెలంగాణ బిసి రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, క్రీడల మంత్రి వాకాటి శ్రీహరిలు అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో మీని స్టేడియం ను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, సాట్‌చైర్మెన్ శివసేనరెడ్డి, కలెక్టర్ కే హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమాఅగర్‌వాల్, ఎండి సోనీబాలదేవిలతో కలిసి సందర్శించారు. స్టేడియంలో కొద్దిసేపు కబడ్డి అట అడి వి ద్యార్థుల్లో జోష్ నింపారు. వనమహోత్సం సందర్బంగా స్టేడియంలో మొక్కను నాటారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌మాట్లాడుతూ గ్రామాల్లో నేటి యువత చెరువుల్లో ఈతలకు పోయి చనిపోతున్నారని అన్నారు కొంత మంది విద్యార్థులు ఈత కొలను అడిగారు అందుకు స్పందించి క్రీడల మంత్రి వెంటనే స్విమ్మింగ్ పూల్ ను మంజూరు చేశారు. క్రికెట్ గ్రౌండ్ కోసం ముఖ్య మంత్రి అనుమతి కోరుతామని తెలిపారు. ప్రభ/త్వం తెచ్చిన అటల విధానంను యంగ్ ఇండియా స్పోర్ట్స్‌యునివర్సిటీని యువత ఉపయోగించుకోవాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో హుస్నాబాద్ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో మంచి పేరు తెవాలని కొరారు.

**తెలంగాణ విద్యార్థులు 2036 ఒలంపిక్స్‌లో సత్తా చాటాలి.**

**క్రీడల మంత్రి వాకాటి శ్రీహరి:**తెలంగాణ విద్యార్థులు రాబోవు 2036లో జరుగు ఒలంపిక్స్‌లో మన సత్తా చాటలని అందుకు ప్రభుత్వం ప్రభుత్వం 800వందల కోట్లు కేటాయిస్తుందని క్రీడల మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. హుస్నాబాద్ విద్యార్థులకు ఎప్పటి నుండో ఉన్న కళ నెరవేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పొన్నం ప్రభాకర్‌అన్నా హుస్నాబాద్‌కు కరీంనగర్‌కు క్రీ డల్లో మంచి పేరు తెవాలని చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడి , సహకిర సంఘః చైర్మెన్ శివయ్యఅర్‌డివో రామూర్తి, కమీషషసర్‌తో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కొల్చారం మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో భూ సర్వే రికార్డులు సర్వేపై ఆరా తీశారు. రికార్డు రూమ్ పరిశీలించి రికార్డులను భద్రపరిచే విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దార్ శ్రీనివాస్ చారి, డిపిటి నాగ వర్ధన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా విజయసారథి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:**భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా బి.విజయసారథి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మానుకోట పట్టణానికి చెందిన విజయసారథి 1988లో సిపిఐలో చేరి నాటి నుంచి నేటి వరకూ విద్యార్థి సంఘ నేతగా ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నో విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు. మానుకోట ప్రాంతంలో విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వమించి విజయాలు సాదించారు. అనంతరం సిపిఐ పార్టీ నాయకుడిగా ఈ ప్రాంతంలో మహబూబాబాద్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై అనేక భూ పోరాటాలు నిర్వహించి వేలాది మంది పేదల ప్రజలకు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు ఇంటి స్థలాలు పంచారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసే రైతాంగ ఉద్యమాలు నిర్వహించి రైతుల కోసం గళం విప్పడం జరిగింది. ఈ ప్రాంతంలో ఎంతోమంది పార్టీకి నష్టం చేయాలని చూస్తే మొక్కవోని దీక్షతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేశారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నికై ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు మిలిటెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో భూ పోరాటాల కేసులు, ఉద్యమ కేసులు, తెలంగాణ ఉద్యమ కేసులు పెట్టడం జరిగింది. వాటికి భయపడకుండా పోరాటంలో ముందుకు పోతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన నాయకుడిగా సిపిఐలో అంచలంచలుగా ఎదిగారు. రైతుల కోసం ఉద్యమించి పోడు రైతు ఉద్యమాలు నిర్వహించి వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని ఛలో కలెక్టరేట్, ఆర్‌డిఓ ఆఫీస్ ముందు అనేక ఆందోళనలు నిర్వహించి విజయసారథి కేసులపాలై జైలు జీవితం కూడా గడిపారు. అనంతరం కొత్త జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో మహబూబాబాద్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకూ జిల్లా సమగ్రాభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలని అనేక చారిత్రాత్మక ఉద్యమాల్లో పాల్గొన్నారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికై పనిచేస్తూ ముందుకు సాగారు. ఈ ప్రాంతంలో దొరలకు ఎదురొడ్డి పోరాటడిన చరిత్ర విజయసారథికి ఉంది. అనేక మండలాలు, ప్రాంతాల్లో పార్టీ లేని చోట పార్టీ నిర్మాణం చేసి మండల కేంద్రాల పార్టీకి అండదండగలుగా ఉండి ముందుకు నడిపిస్తున్నారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్‌జిల్లా పార్టీ నిర్మాణ బాధ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు.

# ఉపాధి పథకాలు విజయవంతంగా అమలు




## సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఉపాది పథకాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా మహిళ సమైక్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రత్యేక జిల్లా సమైక్య సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో బాగంగా చేపట్టిన ఇందిరా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ పంపు స్వయం ఉపాది పథకాలు విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాద్యత జిల్లా మహిళా సమైక్యపై గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు మహిళా సమైక్య సభ్యులు కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ పథకాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. కొత్త ఎంట్రైజేస్ లాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మహిలలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వ్యాపారాల విజయవంతంగా నడిచేందుకు వ్యాపార మెలకువలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలు మంచి లాభాలు వచ్చే వ్యాపారాలు నిర్వహించి అబివృద్ది చెందాలన్నారు. కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు. మహిళా సంఘాలకు ఋణాలు బ్యాంకు లింకేజీలో స్వయం ఉపాది పథకాలు గ్రౌండింగ్ తదితరు అంశాలపై మాట్లాడారు. వచ్చే ఏడాదికాలంలో మహిళలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంక్షేమ కోసం స్వయం ఉపాది పథకాలు ప్రణాలికలు సిద్ధం చేయాలని గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాదించేందుకు కృషి చేయాలని ఈ ఏడాది కన్నా వచ్చే సంవత్సరం ఇంకా మెరుగైన అభివృద్ధి కృషి చేయాలన్నారు . అందుకు స్వయం ఉపాది పథకాల ప్రణాళికను సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయి ,మండల స్థాయి, గ్రామ స్థాయిలలో ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న నియోజకవర్గ ప్రత్యేక మహిళా సమైక్య సమావేశంలో వడ్డి, రాయితీ చెక్కులు పంఫిణి ,బ్యాంకు ఋణాలు పంపిణి కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా కనీసం పదవ తరగతి చదివేలా చూడాల్సిన బాద్యత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఏపిఎమ్ డిపిఎంలు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిఆర్‌డిఓ జ్యోతి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎంపీఎంలు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గించి ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో అమలుచేస్తున్న పథకం కల్యాణ లక్ష్మి పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబాకర్, సీఎంఆర్‌ఎఫ్ నిధుల చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 26 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 26.07 లక్షలు విలువైన చెక్కులు, 22 మంది సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు రూ. 10.31 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మంలంలోనే ఇప్పటి వరకు 2721 మంది లబ్ధిదారులకు సుమారు 23.71 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 8 లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికి మిత్తీలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ అందిస్తున్నామన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు రూ. 13,500 కోట్లతో 3.10 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలో 4.50 ఇళ్ల నిర్మాణానికి రూ. 22.500 కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దారు వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఐలయ్య, సీహెచ్ నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, సారంగపాణి, బూర్ల శంకర్, డాక్టర్ కిషన్, వెంకటేశ్వర్‌రెడ్డి, తోట సత్యం, గట్టు రమేశ్, యాకయ్య, పద్మారెడ్డి, జీడి రమేశ్‌బాబు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఇసుక అక్రమ రవాణాను అరికట్టెందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేష మందిరంలో రెవెన్యూ,టిఎస్ఎండిసీ,ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతి రాజ్ ,ఆర్‌డబ్ల్యూఎస్,భూగర్భ జల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు.ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిఎస్ఎంఐడిసి,ఇరిగేషన్, పోలీస్,రవాణా,పంచాయితీ రాజ్,భూగర్భ జల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కొనసాగుతున్న వరద ప్రవాహాన్ని కన్నెపెల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశాలు ఉన్నా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని మంథని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపుహౌజ్ ను సోమవారం పుట్ట మధూకర్ పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది వరద ప్రవాహం భారీగా కొనసాగుతుండటంతో మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూసి బ్యారేజిలో నీటి నిల్వలు చేయకుండానే గోదావరి వరద ప్రవాహం నీటిని కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా ఎత్తిపోసే అవకాశం ఉందని పుట్ట మధూకర్ అన్నారు. ఈ ఏడాది జులై మొదటి వారం గడిచినా నేటి వరకు వర్షాలు లేకపోవడంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారుమళ్లు పోసే పరిస్థితులు కనబడటం లేదన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి ఉన్నారు.

## యువతలకు ఉపాధి కల్పనకు కృషి చేయండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మహాదేవపూర్ తాలూకా పరిధిలోని మహాదేవపూర్,కాటారం,పలిమెల,మహా ముత్తారం మల్హార్ మండలాల యువతకు ఉపాధి కల్పించడానికి కృషి చేయాలని బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర మైనింగ్,కార్మిక,ఉపాధి కల్పనా శాఖా మంత్రి గడ్డం వివేక్ ను కోరారు.సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మహాదేవపూర్ తాలూకాలోని ఆయా మండలాల పేద యువతకు ఉపాధి అవకాశాలు లేవని ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగాణంలో ఉన్న వేదాశీర్వచన మండపంలో ఎమ్మెల్యేకు వేద పండితులు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిస్ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జనగామ జిల్లా కేంద్రంగా ఘనంగా జరిగాయి. ఎంఆర్‌పిఎస్ జిల్లా అ ధ్యక్షులు గద్దల కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమంగా జరగగా అంబేద్కర్ చౌరస్తాలో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ జనగామ జిల్లా ఇంఛార్జ్ బోడ సునీల్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుగుణాకర్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక, ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణ కాంకిస్తూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమాలు చేపట్టి తన ప్రయాణాన్ని కొనసాగించిందన్నారు. డాక్టర్ సిహెచ్ రాజమౌళి, తోకల చిరంజీవి, సందెన రవీందర్, తాళ్లపల్లి కుమార్, బిర్రు నగేష్, గడ్డం సోమరాజు గుర్రం శాంషన్, నల్ల అంజనేయులు, బొట్ల మహేష్, కొంపల్లి అంబేద్కర్, ఇల్లందుల రాంబాబు, కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితీ జాతీయ అద్యక్షులు జేరిపోతుల పరశురాములు, మల్లిగారి రాజు, దూసరి ధనలక్ష్మి , మక్క నర్సింగరావు, మామిడాల లాజ్, గండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## పిహెచ్‌డి పట్టా సాధించిన తెల్ల వెంకన్న

**ప్రజాపక్షం/నెక్కొండ్ల:** నెక్కొండ మండల కేంద్రం లోని దళిత పేద నిరక్షరాస్యులైన ఈదునూరి, పూలమ్మ, రంగయ్య దంపతుల కుమారుడిగా జన్మించిన (తెల్ల) వెంకటేశ్వర్లు స్థానిక రామకృష్ణ శిశు మందిర్ లో 4వ తరగతి వరకు చదువుకుని 6 నుండి 10వ తరగతివరకు నెక్కొండలోని జెడ్‌పిహెచ్ఎస్ లో ఇంటర్మీడియట్ మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసిడిగ్రీ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి, వరంగల్ కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో అ ర్థ శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ, బీఈడీ ఉపాధ్యాయ శిక్షణ హైదరాబాద్ లో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో వ రంగల్ కాకతీయ యూనివర్సిటీలోతెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ప్రొఫసర్, తుమ్మల, పాపిరెడ్డి పర్యవేక్షణలో ఏమ్మర్ జింగ్ ట్రెండ్ ఇన్ కంజంమ్షన్ పాటర్న్ ఏ స్టడీ ఇన్ రూరల్ ఏరియా ఆఫ్ తెలంగాణ రీజియన్ అనే అంశం పై పరిశోధన చేయడం పూర్తి చేసిన వెంకటేశ్వర్లు, సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వైస్ ఛాన్స్‌లర్ కె.ప్రతాపరెడ్డి,చేతులమీదుగా పట్టా పొందారు.

## నూతన పాఠశాలలు ప్రారంభం



**ప్రజాపక్షం/వెంకటాపురం:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు వెంకటాపురం మండలంలో యోగితా నగర్,శాంతి నగర్, మాట్లాగూడెం, యాకన్నగూడెం గ్రామాలలో నూత న ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. నూతన పాఠశాలల కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారిజి వివి సత్యనారాయణ, లక్ష్మీ నగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్, అలూబాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.వెంకటరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాంబాబు, నర్సింహులు, రాజారావు, బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్సా నరసింహ మూర్తి, ఉపాధ్యాయులు సూర్య నారాయణ, స్వరూప, భుజంగరావు, చందన, కాఫడ్ స్వచ్ఛంద సంస్థ వారు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్ల ఘన స్వాగతం

**ప్రజాపక్షం/హనుమకొండ:** వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఆర్థిక సంస్థ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి





**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి ఐఎఫ్టియు పిలుపు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని భాంజీపేట గోదాం లోని కార్మికులతో జనరల్ బాడీ సమావేశం యూనియన్ నాయకులు మారపాక సుమన్ అధ్యక్షతన నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కోశాధికారి గొర్రె ప్రదీప్, నాయకులు మారపాక సుమన్, బాలు ,సాగర్, గొర్రె శీను, అశోక్, మారపాక ప్రశాంత్, తరుణ్, రమేష్, పిట్టల శశి, . అరుణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.
మౌలిక సదుపాయాలు లేక విద్యార్థుల ఇబ్బందులు

## పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ప్రభ/త్వ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం,వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పేద విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.లేని ఎడల విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తగా సార్వత్రిక సమ్మె




**ప్రజాపక్షం/ నర్సంపేట :** 9న జరిగే దేశవ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి టియూసిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ డివిజన్ నాయకులు బానోత్ జవహర్ లాల్, రాజేందర్, పంతే పూరురాజు, కలిల్, విఠల్, మనోహర్ చారి తదితరులుపాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన జరిగి సంపద సృష్టించబడుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోటి మంది మహిళల్ని కోటీశ్వరుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా స్వయం సహాయ సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారత పరచడానికి, కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యక్రలాపాలను అమలు చేయడానికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. స్వయం



సహాయక సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహాకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఇందు కోసం ఈ రోజు జిల్లా సాథయిలో, 8వ తేదీన మండల స్థాయిలో, 9న గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పరిచి సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు నియోజకవర్గాల వారిగా వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమాకి సంబందించిన చెక్కుల పంపిణీ కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పూరుద్దీన్ డిపిఎంలు, ఎపిఎంలు స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## టిబి రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాను టిబి రహిత సమాజం కొరకు వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిబి ముక్త్ భారత్ అభయాన్‌తో పాటు ఎన్సిడి ప్రోగ్రాం అమలుతీరును జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లిఖార్జున రావుతో కలిసి పీహెచ్‌సీ, సబ్ సెంటర్స్, డాక్టర్లు వైద్య సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీబీపై సబ్‌సెంటర్ల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ప్రతి రోజు సమీక్షించుకుంటూ టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ల డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో నమోదు కానీ గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లను నమోదు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 200 మంది గ్రామ పంచాయితీ సిబ్బంది పేర్లు అధికారుల నిర్లక్ష్యం మూలంగా అన్లైన్‌లో నమోదు చేయలేదని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డిపిఓ ఎన్ స్వరూపకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన అనుఏక మంది గ్రామ పంచాయితీ కార్మికులు వేతనాలు నోచుకోవడం లేదన్నారు. నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని, వెంటన్ పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఖర్చు ఏమీ ఉండదన్నారు. గ్రామ పంచాయితీల్లో అనేక రకాల సేవలు అందిస్తున్న వారికి వేతనాలు ఇవ్వకపోవడం విచారకరమైందన్నారు. డిపిఓ తనకు వారు ఉన్నట్లే తెలియదు అంటు నిర్లక్ష్యంగా మాట్లాడారని, డిపిఓ తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగన్నాథం, సాగర్, వేణు, పెద్దులు, కుమారస్వామి, యాకయ్య, జి కుమారస్వామి,వెంకటయ్య,అంజమ్మరాధిక పాల్గొన్నారు.

## గురుకులాలలో అడ్మిషన్ అవకాశాలను కల్పించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** విద్యార్థులకు గురుకులాలలో అడ్మిషన్ అవకాశాలను కల్పించాలని పి.డి.ఎస్.యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా, నర్సంపేట డివిజన్ పరిధిలోని ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల, సిఇసి, హెచ్ఇసి, అడ్మిషన్ కోసం విద్యార్థులు వాలంటరీగా 40 నుండి 50 వరకు అప్లికేషన్ పత్రాలను నర్సంపేట సోషల్ వెల్ఫేర్ లో సమర్పించుకోవడం జరిగిందని, దీనిని అధికారులు పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని, దీని ద్వారా విద్యార్థుల సిలబస్‌ను కోల్పోతూ విద్యార్థులు విద్యకు వెనుకబడుతున్న పరిస్థితి ఏర్పడుతుందని డిమాండ్ చేశారు. కమిషన్లతో సీట్లు అమ్ముకునే సంస్కృ తి నేడు గురుకుల విద్యాసంస్థల్లో ఉందని ప్రభుత్వం దీ న్ని గుర్తించి సీట్ల అమ్మకానికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకోవాలని,అర్హులైన విద్యార్థులకు తక్షణమే గురుకులల్లో అడ్మిషన్స్ ఇచ్చి 100శాతం అడ్మిషన్లను గురుకుల పాఠశాలలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ హామీ ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అనేక మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన యంగలి నగేష్ అనే దివ్యాంగుడు ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నారని ఇంటర్‌నెట్‌లో పనిచేస్తూ ఉపాధి పొందుతున్నాని, తనకు సొంత ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన దేవేందర్ తన తండ్రి ముడావత్ లింబ సర్వే నెంబర్ 310లో 2028లక్ష సర్పంచ్ అనుమతి పొంది ఇంటిని నిర్మాణం చేసుకోవడం జరిగిందని, దానికి ధృవపత్రాలు మంజూరు చేసి నెంబర్ ఇవ్వాలని కోరారు. బచ్చన్నపేట మండలంకు చెందిన జిల్లా విజయలక్ష్మి తన ధరఖాస్తుతో పాత హరిజనవాడలో సర్వే నెంబర్ 403/82, 404/82లో సొంత స్థలంలో గందమల్ల ఇస్తారి అక్రమించి రేకుల షెడ్‌ను వేసి ఆక్రమించుకున్నాడని ఆయనపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఇలా పలువురు పలు సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వయించారు. ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించానలి జాతీయ కుంటుంబ లబ్ధి పథకం ప్రగతి సాధించాలన్నారు. . ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్‌తో పాటు డిప్యూటి కలెక్టర్ సుహాసిని, ఆర్డిఓ గోపిరామ్, హనుమంతనాయక్ డిఆర్‌డిఓ వసంత పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన దొంతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వెంకటాపురంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వారి అవసరాలను తీర్చుటలో బాలవికాస సేవలు అమోఘమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ, నర్సంపేట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట న్యాయస్థానం ఏజిపి బండి శివకుమార్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోస్టుమార్చండి కేశవులు చాలా శ్రీపాల్ రెడ్డి కొల్లి వెంకట సుబ్బారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఆవుల శ్రీనివాస్, పోలిశెట్టి భాను మంగళ బాబు, రెడ్లవాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రోజనాల




సంపత్ అనిల్, సత్యం సుంకరి వాసు, హాటియ, సురేష్, కొండపల్లి వెంకన్న, మల్లం భాస్కర్ అఖిల్ పాల్గొన్నారు.

**పలువురిని పరామర్శించిన దొంతి**

వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడి తండ్రి అనారోగ్యంతో స్పష్టత గుడి కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన దొంతి మాధవరెడ్డి. అనంతరం అప్పారావుపేట మాజీ ఎంపీటీసీ ఉడుగుల వెంకటేశ్వర్లు, ఆరోగ్య పరిస్థితిని వాకబ్ చేసి అతడిని పరామర్శించిన దొంతి మాధవరెడ్డి,

## ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రతి రైతు తమ యొక్క వ్యవసాయ క్షేత్రం వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటుచేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మన జనగామ మన నీళ్లు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మన జనగామ జిల్లాలో తగ్గిపోతున్నటువంటి భూ గర్భ జలాలను పెంచడానికి ప్రతి రైతు స్వచ్ఛందంగా ఇంకుడు గుంతలను ఏర్పాటుచేసుకోవాలని, వీటితో భూగర్భజలాలు పెరిగి నీరు నిల్వ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో శరత్ చంద్ర, ఏఈవోలు వెంకటేష్, మహేష్,దీపక్, రాధిక, ప్రవళిక, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్‌ఒకు సమ్మె నోటీస్ ఇచ్చిన ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు రాజారెడ్డి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జులై 9న హైధరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆల్ ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన కమిటీ పిలుపుమేరకు ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఏఐటీయూసీ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో మల్లిఖార్జున్ రావుకు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు రాజారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ఒక రోజు మహాధర్నాకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, మల్లేశం, అంజి, కవిత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో దేవరుప్పల ఎపిఒ మృతి



**ప్రజాపక్షం/దేవరుప్పుల/ పాలకుర్తి :** దేవరుప్పుల ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న కమ్మగాని శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగింది. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రెండు దశాబ్దాల క్రితం ఎస్ఆర్ఈజీఎస్‌లో ఏపీవోగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఆయన దేవరుప్పుల మండల ఏపీవోగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన ఆయన కల్వర్టుపై కూర్చున్నాడని ఒక్కసారిగా గుండె ఆగిపోయి అక్కడికక్కడే కుప్పకూలాడని స్థానికులు గమనించి హుటాహుటిన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. బాధిత కుటుంబాన్ని డీఆర్డీవో పీడీ వసంత, జిల్లాలోని ఈజీఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు హాజరై మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పంట పూర్తి సమయానికి కావలసిన యూరియా ఇప్పుడే తీసుకెళ్లొద్దు

**ప్రజాపక్షం/నెక్కొండ:**రైతులు వారి పంటలకు కావలసిన మొత్తం యూనియన్ ఓకే మరి కొనుగోలు చేయడంతో కృత్రిమ కొరత ఏర్పడుతున్నదని రైతులది గమనించాలని యూరియాపై డబ్బులు వృధాగా పెట్టుబడి పెట్టకూడదని అవసరానికి తగ్గట్టు యూరిన్ మాత్రమే కొనుగోలు చేయాలని, మండల వ్యవసాయ అధికారి నా గరాజు అన్నారు. ఈ ఆరు సెంటర్లలో 39 గ్రామ పంచాయతీల రైతులకు తీసుకెళ్లాలని, యూరియాకు ఎలాంటి కొరత లేదని కానీ రైతులే అనాలోచిత నిర్ణయంతో కృత్రిమ కోరత సృష్టిస్తున్నారన్నారు.

## సేవాలాల్‌ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** బంజార జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతుడు సంత్ సేవాలాల్ మహరాజ్‌ను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెలికట్ట శివారు పెద్దమంగ్య తండాలో సోమవారం సంత్ సేవాలాల్ మహరాజ్, మేరామా యాడి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గిరిజనుల్లోని సాధు గురువు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. స్థానికులతో కలిసి ఝాన్సీరెడ్డి పూజలో పాల్గొన్నారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక, సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడేందుకు సేవాలాల్ మహరాజ్ జీవితాంతం పోరాటం సాగించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు, మంగళపల్లి రామచంద్రయ్య, పెరటి యాకూబ్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జిఒను వెంటనే రద్దు చేయాలి

## హనుమకొండ కలెక్టరేట్ ఎదుట జిఒ కాపీల దగ్ధం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన 282 జి ఓ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సిఐటియు,ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీల ను దగ్ధం చేయడం జరిగింది. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, కార్మిక వ్యతిరేక చర్యలు ఉపసంహరించుకోవాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను కారు చౌకగా మరింత దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మిక వర్గం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈ సమయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడవడం కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకుల ఆలోచన ధోరణి తేట తెల్లమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం వారానికి ఐదు రోజులు ఉండాలని పోరాటం చేస్తుంటే యజమానుల పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది గంటల సమయాన్ని 10 గంటలకు పెంచుతూ జీవో ఇవ్వడం దుర్మార్గమని తక్షణమే భేషరతుగా జీవో 282 ను రద్దు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, బరుపట్ల మహేష్,మంద మల్లేశం, గొడుగు వెంకట్, కె రవీందర్, బొట్ల కుమారస్వామి, రవి, రీల్ పూర్ణచందర్ పాపయ్య లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఎంపి ఈటల పరామర్శ

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్ తల్లి ఇటీవల మృతి చెందగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి ఈటల రాజేందర్ అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట మాజీ ఎంపి సీతారాం నాయక్, జమ్మికుంట మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, పల్లె వెంకట్ రెడ్డి, తుమ్మ శోభన్ బాబు, మౌటం సంపత్, పిల్లి సతీష్ తదితరులు ఉన్నారు. అదే విధంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేసిన సదానందం తండ్రి ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను ఈటల రాజేందర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు.

## నూతన బస్‌సర్వీస్ ప్రారంభం

**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్ ఆద్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్‌చేసి నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. వరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రబెల్లి గ్రామస్థుల కోరికమేరకు హుజురాబాద్ డిపో బస్ నుండి నూతన బస్ సౌకర్యాన్ని కల్పించారు ఈబస్ ప్రతి రోజు ఉదయం సాయంకాల సమయాలలో బస్ సర్వీస్ సేవలు ఉంటాయని గ్రామస్తులు సకాలంలో ఈబస్‌సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఎర్రబెల్లి గ్రామా ని అడుగగానే బస్ సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో కార్యక్రమంలో శ్రావణ్, కిశోర్, దిలీప్, రాజు,వెంకటస్వామి,ఫరీదుతదితరులుపాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పెరమల్ల వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కూనూరు గ్రామంలో ఇల్లందుల నర్సయ్య ఇటీవల మృతిచెందగా బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరమల్ల వెంకటేశ్వర్లు నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మండల పార్టి అధ్యక్షులు నగేష్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురేష్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సారయ్య, బూత్ అధ్యక్షులు బుచ్చయ్య, నాయకులు యాకస్వామి పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఐటిడిఏ పరిధిలోని వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం, ఏటూరునాగారం మండలాలలో పోడు భూముల వారసత్వ సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు వ్యవసాయ బోర్లు, కరెంట్ సౌకర్యం, పోడు భూముల పట్టాలకు బ్యాంక్ రుణాలు ఇప్పించాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పిఓ చిత్రామిశ్రాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రెవెన్యూ, పోడు భూముల వివాద సమస్య వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి సమస్య పరిష్కరించాలని, సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల వారసత్వ సమస్యలతో పాటు ప్రతి ఎకరానికి రైతుబంధు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొంది రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఇర్ప శ్రీను, కోరం చిరంజీవి, కోటే కృష్ణారావుపాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన, సంపద సృష్టి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత, మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా జరుగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశానికి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ హాజరై ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా స్వయం సహాక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ నెల 10 నుండి 16 వరకు సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో నూరుద్దీన్, డీపీఎంలు, ఏపీఎంలు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం:**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పోలీసు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి నిర్బంధించారు. తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాలను అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది అధికారం రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతూ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా నిరసన గలం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు జిల్లా కేంద్రానికి రావాలని పిలుపునివ్వగా కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం సిగ్గు చేటని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని అది తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య కాలంలో సల్వాయి గ్రామంలో సుక్క రమేష్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్లల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ముదుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, గడ్డం వివేక్, శాంతమూర్తి యాదవ్, మాజీ సర్పంచ్లు పూనెం శ్రీదేవి, సూరిబాబు, యూత్ అధ్యక్షులు నాని, బట్ట నాగేందర్, మాంచర్ల నాగేశ్వరరావు, కొప్పుల మల్లికార్జున్, కొప్పుల వినోద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, బద్ది ఆదినారాయణ, జానకమ్మ, కృపావతి, ఉన్నారు.

## గ్రామ కార్యదర్శిపై దాడి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గ్రామ కార్యదర్శిపై దాడి చేసిన సంఘటన మండలంలోని వాచ్యతండా గ్రామ పంచాయితీలో చోటు చేసుకుంది. గ్రామ కార్యదర్శి భూక్య లింగం గ్రామ పంచాయితి ఆవరణలో ఇందిరమ్మ ఇండ్లు తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు సాక్షన్ చేయలేదని బానోతు బాష మనసులో పెట్టుకుని తనకు ఇల్లు ఉన్నా కూడా తనకు రాలేదని వేరే వ్యక్తి అయిన రమేష్ అనే వ్యక్తిని రెచ్చగొట్టి గ్రామకార్యదర్విపై కర్రలతో దాడిచేయడం జరిగింది. గ్రామస్థులు అడ్డుకుని కార్యదర్శిని పంచాయితి భవన్‌లోకి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం గ్రామ కార్యదర్శి లింగం తనపై దాడి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ దాడిపై గ్రామ కార్యదర్శులు ఖండిస్తూ ఇలాంటివి పునరావృతం కాకుండా వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఖిలా వరంగల్ మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఖిలా వరంగల్ మండల యూనిట్ (వరంగల్ జిల్లా) సర్వసభ్య సమావేశం 07–07 –2025 మండల అధ్యక్షులు వి.సోమేశ్వర రావు గారి అధ్యక్షతన అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ (జన్మ భూమి జంక్షన్) లో జరుగగా, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మార్చి 2024 నుండి రిటైర్ అయిన వారికి నేటి వరకు పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు కాక ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మరణాలు సంభవిస్తున్నాయని వెంటనే వాటిని విడుదల చేసి మరణాలు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇన్క్రిమెంట్లు మంజూరు చేసి, పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆర్థిక చట్టంలో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యతిరేక బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఖిలా వరంగల్ మండల యూనిట్ (వరంగల్ జిల్లా) గౌరవ అధ్యక్షులు:కల్వచెర్ల హనుమంత రావు, అధ్యక్షులు వలబోజు సోమేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కందుకూరి కృష్ణ మూర్తి ఉపాధ్యక్షులు: వేల్పుల రవీందర్, టి.సరస్వతి, ఎం.రత్నం కార్యదర్శులు: సమ్మెట భద్రయ్య, కె.హైమావతి, పి.లక్ష్మి నారాయణ, సలహాదారు బెల్లంకొండ రమేష్

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని శివరామపురం గ్రామంలో మారుపల్లి రామ్‌రెడ్డి, తండ్రి మారుపల్లి గోపాల్‌రెడ్డి, మైలారం గ్రామానికి చెందిన తాళ్ల వెంకట్‌రెడ్డి తల్లి తాళ్ల సుగుణమ్మ, కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఇటీవల అనారోగ్యాలతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సయ్య, సోమయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు ప్రసాద్, యూసఫ్, రాజ్, ఎల్లస్వామి, రామ్, వేణు, సతీష్, సాయి గౌడ్, రాంబాబు, సింహాద్రి, యాదగిరి, లక్ష్మణ్, నరేష్, కుమార్, గ్రామపార్టీ అధ్యక్షులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:**ములుగు జిల్లా కేంద్రం లో శాంతియుత నిరసన కార్యక్రమానికి మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో వెళ్తున్న బిఅర్ఎస్ పార్టీ నాయకులును మంగపేట పోలీస్‌లు అక్రమంగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయినవారు మంగపేట మండల సొసైటీ చైర్మన్ చైర్మన్ తోట రమేష్ తాటి కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బడిశా నాగరమేష్, నూతిలకంటి ముకుందం కొమరం ధనలక్ష్మి, కాడబోయిన నరేందర్, చల్లగురుగుల తిరపతి, సీనియర్ నాయకులు మలికంఠి శంకర్ రావుల, రమణ, యాగ్గడి అర్జున్, బుట్టో అయూబ్ హుసేన్, మూగల రమేష్, కర్రీ శ్రీను, కుదురుపాక చిట్టిబాబు, గుండారపు రమేష్, గౌని రమేష్, సుంకోజు, ప్రశాంత్, బడిశా నవీన్, సోషల్ మీడియా వారియర్స్ బీసా, సాంబయ్య, గుడివాడ శ్రీహరి, మునిగేల నరేష్, పూజారి సతీష్, మూగల రాము, ఇందారాపు రమేష్, బట్ట వీరాస్వామి, మడకం రమేష్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలలో ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/హత్నూర:**డాక్టర్ బిఆర్అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల హత్నూర సంగారెడ్డి జిల్లా ఒకేషనల్ కోర్సు కంప్యూటర్ గ్రాప్ అండ్ ఎకనామిక్స్ (సీజీఏ) కంప్యూటర్ సైన్స్ (సీఎస్) ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజజీ (ఈ సీటి) కోర్సులలో భోదించుటకు అద్యాపకుల నియామకం కోసం ఈ నెల 8వ తేదిన హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఎదురుగా ఉన్న (మెట్రో పిల్లర్ నెంబర్ ఏ 1565 ) వద్ద సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల నందు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మదుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు బి.టెక్ లలో కంప్యూటర్ సైన్స్ ఎలక్ట్రానిక్ ,మెకానికల్ ఆటో మొబైల్ సివిల్ కంప్యూటర్ సైన్స్ లో 60 శాతం మార్కులు కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఓరిజినల్ సర్టిపికెట్ లతో 8వ తేదీన హాజరు కావాలని తెలిపారు. ఉద్యోగంలో సెలక్షన్ అయిన అభ్యర్థులకు గరిష్ట జీతం నెలకు 48వేల వరకు పొందవచ్చునని తెలిపారు.

# ఆలయం వద్ద దుకాణాల వేలం పాట



**ప్రజాపక్షం/హత్నూర:** మండలంలోని షేర్ఖాన్‌పల్లి గ్రామంలో గల శ్రీపలుగు మీది నల్ల పోచమ్మ దేవాలయం వద్ద దేవాలయ శాఖ ఆద్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామస్థులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ వేలం పాటకు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు శ్రీనివాస్ తహసీల్దార్ సర్వీన్ షేక్ ఆద్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కొబ్బరి కాయలు హక్కును నిరంజన్ 9 లక్షల 7వేల రూపాయలకు దక్కించుకున్నారు. లడ్డు ప్రసాదం 5 లక్షల 14 వేలకు వంశీకు దక్కగా ఓడి బియ్యం అమ్మవారి చీరలు 2 లక్షల 70 వేల రూపాయలు ఆశన్న గౌడ్ దక్కింది. మొక్కు బట్టలు రెండు లక్షల ఒక్క వేయి రూపాయలు నవీన్ కుమార్ దక్కగా కొబ్బరి నక్కలు 50 వేల రూపాయలకు పోచయ్యకు అవకాశం దక్కినట్లు వారు తెలిపారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వద్ద వేలం పాటల మొత్తం 20 లక్షల 7 వేల రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇఓ దేవనా ఆలయ చైర్మన్ మల్లాగౌడ్ సిబ్బంది వెంకట్ రెడ్డి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూమి కబ్జా...

## హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఖాతరు చేయని మాజీ సర్పంచ్ వైనం తహసీల్దార్‌కు రాంపూర్ ప్రజల ఫిర్యాదు



**ప్రజాపక్షం/కొల్చారం:**ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఖాతరు చేయకుండా ప్రజా ప్రతినిధి కబ్జా చేసిన వైనం రాంపూర్ లో చోటుచేసుకుంది. అగ్రహానికి గురైన ప్రజలు సోమవారం సదరు వ్యక్తి పై చర్యలు తీసులోవాలని మండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. రాంపూర్ గ్రామ శివారులో కబ్జాకు గురైన కప్పల కుంట, తేనెల కుంటలో మొత్తం 10 ఎకరాలు ప్రభుత్వ భూమి ని స్వాధీనం చేసుకొని, హెచ్చరిక బోర్డులను ప్రస్తుత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ గత తహసీల్దార్ గఫర్ మియా ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 373 లో కబ్జాకు గురైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భూమిలో ఎలాంటి వ్యవసాయ పనులు చేపటవద్దని, ఎవరైనా చేపడితే రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుసుంటామని హెచ్చరించిన అవి ఏమి పట్టనట్టు మాజీ సర్పంచ్ యాదగిరి అట్టి భూమిలో అక్రమంగా ట్రాక్టర్ లతో భూమిని చదును చేస్తున్నాడని, ఫిర్యాదు లో పేర్కొన్నారు. స్పందించిన తహసీల్దార్ శ్రీనివాస్ చారి వెంటనే ఆర్ఐ, సర్వేయర్ లు పొజిషన్ వద్దకు వెళ్లి నివేదిక ను సమర్పించాలని వారిని ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చేపడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, జంగిటి పోచయ్య, నెల్లి రాజు, సోమ శేఖర్, ప్రశాంత్, ప్రసాద్, ముత్యం, అనిల్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## ప్రజావాణికి 61 దరఖాస్తులు



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు వచ్చాయి.భూ సమస్యలు 29. ఇందిరమ్మ ఇండ్ల కొరకు 07, పింఛన్లు 04, ఇతర సమస్యలు 21 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నగేష్, డి.ఆర్.ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తుశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నారాయణ నాయక్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:**మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) గా నారాయణ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా బాధ్యతలు నిర్వహించిన శంకర్ గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు సోమవారం మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న నారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో నారాయణ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ ను జిల్లాలోని విద్యుత్తు శాఖ డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు, అధికారులు, సిబ్బంది తదితరులు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని, విద్యుత్తు శాఖకు సంబంధించి అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# పరిశ్రమల వద్ద ఆటో ప్రచార కార్యక్రమ నిర్వహణ

## సిఐటియు జిల్లా కార్యదర్శి సాయులు



**ప్రజాపక్షం/హత్నూర:**జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయులు జిల్లా మండల పారిశ్రామిక ప్రాంతాల్లో నిరసనలు కార్యక్రమాలు అయ్యేవరకు మరో పోరాటం చేయాలన్నారు. హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లో సోమవారం నాడు వివిధ పరిశ్రమల వద్ద ఆటో ప్రచార కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్బంగా సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ గా తెచ్చి పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్న కార్మికుల హక్కులను హరించి లాభాల కోసం ఆలోచించే పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు ఐతే కార్మికులకు సమ్మె చేసే హక్కు, యూనియన్ పెట్టుకునే హక్కు, పని 8 గంటలకు బదులు 12 గంటలకు అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వంద సంవత్సరాల క్రితం జరిగిన కార్మిక వర్గ పోరాటంతోనే ఈ హక్కులు సాదించామన్నారు. ఈ విధంగా మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుంటే పోరాటం తప్పదన్నారు. జులై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జిల్లా మండల పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మిక వర్గాలు స్వచ్ఛందగా పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సాహాయ కార్యదర్శి ఎం యాదగిరి జిల్లా ఉపాధ్యక్షులు మంగా హత్నూర మండల నాయకులు , రాములు నర్సింలు ,శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో టవర్ ఎక్కిన యువకుడు

**ప్రజాపక్షం/రేగోడ్:**మండల పరిధిలోని మద్యం మత్తులో యువకుడు టవరికి గంటపాటు హల్చల్ చేశారు రేగోడ్ గ్రామానికి చెందిన నవీన్ సోమవారం సాయంత్రం మద్యం మత్తులో తన డబ్బులు ఎత్తుకెళ్లారని బిఎస్ఎల్ టవర్ ఎక్కాడు గ్రామస్తులు నచ్చజెప్పిన కిందకి దిగకపోగా అటుగా వెళుతున్న రేగోడ్ గొల్ల చంద్రశేఖర్ పోగొట్టుకున్న డబ్బులు ఇస్తాను అన్ని టవర్ దిగాలంటూ చెప్పడంతో టవర్ కిందకి వచ్చి డబ్బులు తీసుకొని కిందికి దిగాడు

# త్వరలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

## ఎంఇఒదశరథ్

**ప్రజాపక్షం/కొండాపూర్ :**కొండాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రదానోపాద్యాయులతో మండల విద్యాధికారి దశరథ్ సోమవారం మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 200526 సంవత్సరంకు గాను పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాద్యాయులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చేనటువంటి పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను ,దుస్తులను మండలంలోని అన్ని పాఠశాలలకు సకాలంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలం ప్రదానోపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సంజయ్‌నగర్ 53/1 సర్వే నెంబర్ భూమిలో సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్‌లు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పూర్తి చేసి ప్రజలకు అందించాలన్నారు. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తిచేసి ప్రాంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు.కార్యక్రమంలో నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ తీసుకొచ్చిన జిఓను ఉపసంహరించాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** కేంద్ర బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడల్ అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను తీసుకొచ్చి 12 గంటల పని విధానాన్ని అమలుచేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏంటో అర్థమవుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అన్నారు. మండల కేంద్రంలో జులై 9న జరిగే సమ్మె కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి హమాలీ సంఘం నాయకులు పాండ్యాల అంజయ్య అధ్యక్షత వహించగా విజేందర్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నోట్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ దేవేందర్‌రెడ్డి, మునీశ్వరానంద స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారత సేవాశ్రమ సంఘం, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల సుమారు 1100ల మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎంపీడీవో ,డీటీ రామారావు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి పాల్గొన్నారు. చేప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు,మండల విద్యాధికారి , హెచ్ఎం ,ఎఎస్ఐ రాజయ్య, కోఆర్డినేటర్ రమేష్, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి , టీజేయూ ప్రధాన కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పని గంటల పెంపు జిఓ నెంబర్ 282ను రద్దు చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు
కడారి నాగరాజు

ప్రజాపక్షం/నర్సాపూర్:పని గంటల పెంపు జిఒ నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడుకడారి నాగరాజు అన్నారు. సిఐటి యు ఆధ్వర్యంలోజిఒ కాపీతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ దు కాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సె క్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జిఒ నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసింద ని అన్నారు. ఈ జిఒ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడి ందని అన్నారు. ఈ జిఒ అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిప డ్డారు. జిఒ లో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొ న్నది. ఈ జిఒ ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టా లను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్‌లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వంజిఒ నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్ష ణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాఘభూషణం, గోవర్ధన్, యాదగిరి, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన

ప్రజాపక్షం/రామాయంపేట: రామాయంపేట మున్సిపాలిటి 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. సోమవారం పార్టీ నాయకులు పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు, మాజీ కౌన్సిలర్ దేమె యాదగి రిలు ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంబిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రామాయంపే టలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు అదికారితో పాటు లబ్ధిదారులు మ్యాతరి రాజేశ్వరి, అల్లాడి వెంకటేశం, వీరాంజనేయులు, బీర స్వామి, మంగలి పవన్, ఇమామ్, సత్యం, బాలరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు నర్సరీ పరిశీలన

ప్రజాపక్షం/కొండాపూర్: కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలో కొండాపూర్ ఎంపిడిఓ సత్తయ్య సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో బాగంగా గ్రామ పంచాయతీ కార్యాల యాన్ని సందర్శించి అలాగే గ్రామంలో జరుగు తున్న ఉపాది హామీ పనులను పరిశీలించారు. మొత్తం 44 మంది ఉపాది హామీ కూలీలు రెండు ఫారం ఫండ్స్ పనులను పరిశీలించి అద్భుతంగా చేస్తున్నారన్నారు. అలాగే గ్రామంలోని నర్సరీని పరిశీలించి మొక్కలన్ని ఆరోగ్యంగా ఉన్నాయ న్నారు. 7వేల మొక్కలను నర్సరీలో పెంచడం జరి గిందని ఈ మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్న యన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓల ఎంస త్తయ్య, తోపాటు ఏపిఓ వీరప్ప ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయతీ కార్యదర్శి మంజు ల తదితరులు పాల్గొన్నారు.

## పాటల పల్లకి పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి మెదక్‌లో నేర్నాల కిషోర్

ప్రజాపక్షం/హత్నూర:గుమ్మడిదల పురపాలక సంఘం కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద స్థానిక కళాకారులతో కలసి కవి, గాయకులు నేర్నాల కిషోర్ ఉమ్మడి మెదక్ జిల్లా టీఎన్జీ భవన్‌లో ఏర్పాటు చేసిన పాటల పల్లకి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేర్నాల కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ కళల ఖజాన ,కులకర్మలకు పుట్టినిల్లు మన తెలంగాణ ఇలాంటి తెలంగాణ ప్రాంతంలో దగా పడ్డ కళాకారులు మారుమూల ప్రాంతాలలో జీవనోపాది కరువై నలిగిపోతున్న కళాకారులకు జీవం పోసే దిశగా పాటల పల్లకి చేయూతనిస్తుందని వారు అన్నారు. సంగీత, సాహిత్య, జానపద,వాయిద్య నృత్యకళాకారులను ఒక వేదికపై తేవడమే పాటల పల్లకి ముఖ్య లక్ష్యమని ఈ నెల 13 వ తేదిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సీనియర్ కళాకారులు ఆధ్వర్యంలో కవి ,గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో పాటల పల్లకి పేరుతో 12 గంటల పాటు మూగబోయిన ఉద్యమ జానపద కళారూపాలను వెలికి తీసే విన్నుత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 13వ తేదీన మెదక్ టీఎన్జీ భవనంలో ఉమ్మడి మెదక్ జిలా కళాకారులచే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దగా పడ్డ కళాకారుల ఆట పాట కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలలు నుంచి విచ్చేస్తున్న కళాకారులు అతిరథ మహారథులు ఎందరో ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట ,మెదక్, సంగారెడ్డి, జిల్లాల కళాకారులు హాజ రుకావాలని వారు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కవి ,గాయకులు నేర్నాల కిషోర్ తో పాటు కళా ప్రసాద్ నీరుడి, సాయన్న, అల్లీపూర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ నగరం గ్రామలలో సోమవారం రోజున మొహరం పండుగ వేడుక లను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పీర్లను ఊరేగించారు. భక్తులు దట్టీలు పూలుమలిజా కుడుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాదత్ అనగా 72 మంది ప్రాణాలు కోల్పోయిన రోజుగా మొహరం పండుగ కొలుస్తామని త్యాగానికి ప్రతీకగా పీర్ల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. నస్కల్ నగరం తండా, గ్రామల ప్రజలు సాయంకాల సమయంలో కులాలకు అతీతంగా అలాయి బలాయి అసైదుల ఆటపాటలతో ఆడుతూ పండుగ వేడు కలు జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్రాఫీల్, సద్దాం, ఎక్స్ ఎంపీపీ సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐ, ఎస్ఐలకు శుభాకాంక్షలు తెలిపిన నరేన్ దేశ్‌పాండే

ప్రజాపక్షం/కొండాపురం :ఇటీవల కొండాపూర్ కు బదిలీపై వచ్చిన నూతన సిఐ సుమన్ కుమార్ ను ,అలాగే నూతనంగా వచ్చిన ఎస్ఐ సోమేశ్వరి ని దేశ్‌ప్యాండే ట్రస్ట్ చైర్మన్ బీజేవైఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు నరేన్ దేశ్‌పాండే సోమవారం నాడు కొండాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్‌లో సిఐ, ఎస్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశ్‌ప్యాండేతో పాటు ప్రశాంత్ ,విష్ణు, శివ తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ వద్దు .. గ్రామ పంచాయతీ ముద్దు



ప్రజాపక్షం/జిన్నారం : పటా న్చెరు నియోజకవర్గంలోని పలు మండలాలను మున్సిపాలిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కష్టాలు తెచ్చే పెట్టే పరిస్థితి నెలకొందని పచ్చటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చి నిర్ణయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాళ్ల కత్వ గ్రామ ప్రజలు,,యువకులు ,చిన్నలు ,పెద్దలు ముక్త కంఠంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోని పటాన్చెరు నియోజకవర్గ అనేక గ్రామాలను మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం సరికాదని రాళ్లకత్వ గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాలలో చిన్న ,సన్న కారు రైతులు, కూలీలు, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని గ్రామ పంచాయతీ హోదాను కోల్పోతే గ్రామీణ ఉపాది హామీ పథకాలు వర్తించవని గ్రామ కంఠం భూములలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న వ్యవసాయ ఋణాలు విష యంలో వెసులు బాట్లు కోల్పోచే ప్రమాదం ఉందిన ప్రజల అభిప్రాయం పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ముందుకు సాగాలని కోరుతున్నారు. ఈకార్యక్ర మంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు ,యువకులు పెద్దలు చిన్నలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి 59 జిఒ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకున్న వారిపై చర్య

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: మోసపూరితంగా ప్రభుత్వ భూమిని 59 జి.ఓ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకొన్న వారి పై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెంబర్ 374 లోని ప్రభుత్వ భూమిలో దాదాపు తొమ్మిది వందల గజాల పైగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేకున్నా ఇండ్లు ఉన్నట్లు ఐదుగురు వ్యక్తులు మున్సిపల్ కార్యాలయంలో తప్పుడు పత్రాలతో ఇంటి నెంబర్లు పొంది వాటి ద్వారా మోస పూరితంగా 59 జిఓ కింద తహసీల్దార్ సంగారెడ్డి ద్వారా క్రమబద్ధీకరణ చేసుకొని అక్రమ నిర్మాణాలు చేస్తు న్నారని ఇట్టి అక్రమ నిర్మాణాలపై గత డిసెంబర్ నుండి అనేకు సార్లు పిర్యాదు చేసిన సంగారెడ్డి తహసీల్దార్ రెవెన్యూ డివిజన్ అధి కారి సంగారెడ్డి ,మున్సిపల్ కమీషనర్ లు అక్రమ నిర్మాణాలపై ఏలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆర్‌డిఓ సంగారెడ్డి తహసీల్దార్ సంగారెడ్డి మున్సిపల్ కమీషనర్ సంగారెడ్డి ల అలసత్వం కారణంగా కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి అక్ర మార్కుల చేతిలో అన్యాక్రాంతం అవుతున్న అధికారుల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయని వెంటనే ఇట్టి అక్రమ క్రమ బద్ధీ కరణ అక్రమ నిర్మాణల కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా వాణిలో జిల్లా కలెక్ట ర్‌కు ఫిర్యాదు చేసిన సంగారెడ్డి పట్టణానికి చెందిన జి. వి వసంత్ ఎం శ్రీదర్‌లు కోరుతున్నారు.

## మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/కొండాపూర్ :పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా సోమ వారం నాడు మండల కేంద్రమైన కొండాపూర్ లో మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంజేఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ దేవరం పల్లి అశోక్ మాదిగ హాజర య్యారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ ను సాదించిన ఘనత మందకృష్ణ మాదిగదని అన్నారు. గత ప్రభుత్వంలో చిన్నపిల్లల గుండె ఆపరేషన్ల కొరకు ఉద్యమం చేసి ఆరోగ్యశ్రీ ద్వారావిజయం సాదించిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఇలా చెప్పకుంటే పోతే 30 సంవత్సరాల నుండి సాదిం చిన విజయాలు అనేకమన్నారు. ఈ రోజు ఆయన 60వ పుట్టిన రోజు వేడుకలను కొండాపూర్ మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం తోపాటు రాజు అనిల్ కుమార్, నర్సింలు నాయకులు ఎల్లయ్య రాంచం దర్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా అమలు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతి

ప్రజాపక్షం/నర్సాపూర్:రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ రైతులు పంటల సమయంలో అతివృష్టి అనావృష్టి లను ఎదు ర్కొంటూ పంటల్లో ఎంతో నష్ట పోతున్నారన్నారు. రైతులకు కలిగిన పంట నష్టం పరిహారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల విన్నపాన్ని మన్నించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంటల బీమా యోజన పథకా లను తక్షణమే అమలు చేయాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా పథకం వల్ల ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసినట్లు అవుతుందని పేర్కొంటూ పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్య క్షుడు పత్రాల యాద గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమ్మోల్ల మైసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, జిల్లా ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు

మెదక్ జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు చేప ట్టిన డివి శ్రీనివాసరావును మెదక్ ఎస్పీ కార్యాల యంలో జిల్లా రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్, గౌరవ అధ్యక్షులు అక్కమ్మోల్ల మైసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ,జిల్లా ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్ కార్యవర్గ సభ్యులు లంబ పరుశురామ్ లు కలిసి ఎస్పీ డివి శ్రీనివాస్ రావుకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులకు ఏమి అవసరాలు ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

ప్రజాపక్షం/తొర్రూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని తొర్రూరు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. మండలంలోని చింతలపల్లి ఎంపీటీసీ పరిధిలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీరామ్ సుధీర్, మాజీ జెడ్పీటీసీ, జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి పనులే ప్రజలకు కనబడుతాయని చెప్పారు. ఈ సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి ప్రమోద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, గ్రామాల ఇన్చార్జ్‌లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి సంతాపసభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ప్రజాపక్షం/పరకాల :** పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి స్మరణలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో స్వేరో పలకరింపు,సంతాప సభ సోమవారం నిర్వహించారు. ఈ సంతాప సభలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. తొలుత పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు.కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్ నాయకులు,నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులుతదితరులుపాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ

**ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట :** వారం రోజుల పాటుగా జరిగిన పీర్ల పండుగ వేడుకలు మొహర్రం ఉత్సవాలతో ముగిసాయి. పీర్ల పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్‌లు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండల కేంద్రంలో పీర్ల ముందు దప్పు దరువులు వేస్తున్న కళాకారులకు 15 వేయిలతో 12 జతల గజ్జలను గిరి కొండల్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ధూళిమిట్ట పీర్ల ఉరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరి కొండల్‌రెడ్డికి ధూళిమిట్ట గ్రామం పీరీల పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలతో పాటుగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, ధూళిమిట్ట గ్రామస్తులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా నిరసన ఆపలేరు

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు లో జరిగే ప్రజా నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు సోమవారం తరలి వెళ్తున్నారని పోలీసులు ముందస్తు అరెస్టు చేస్తారా అని ఈ అరెస్టులతో ప్రజా నిరసన కార్యక్రమం ఆపలేరని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల రామన్న కృష్ణారెడ్డి అన్నారు. పోలీసులు ముందస్తు అరెస్టులు చేసిన వారిలో మండల యూత్ అధ్యక్షుడు మెడిగ తిరుపతి యాదవ్, మండల మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గొంది రమణారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నం సాంబశివరావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తల్లాడి వెంకటేశ్వర్లు, వాజేడు గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కల్లూరు సతీష్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.

## జిఓను దహనం చేసిన కార్మిక సంఘాల నేతలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కార్మికులకు ఎనిమిది గంటల నుండి 10 గంటలకు పెంచుతూ తెచ్చిన జిఓ 282ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, సిఐటియు రాష్ట్రకార్యదర్శి కాముని గోపాలస్వామి, బిఆర్‌టియు రాష్ట్రకార్యదర్శి మంచేనర్సింలు, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదారి మల్లేశంలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న జిఓ 282 తేస్తూ ఎనిమిది గంటల నుండి 10 గంటలకు వాణిజ్య సముదాయంలో కార్మికులు పనిచేయాలని సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు. ఇట్టి సర్క్యులర్ కాపీలను సిద్దిపేట జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ 1886లో కార్మికులు ఎనిమిది గంటల పనివిధానం కావాలని పోరాటం చేసి ఎందరో ప్రాణత్యాగం చేసిన ఫలితంగా వచ్చినటువంటి ఎనిమిది గంటల పని చట్టం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు పరిచి వాటి స్థానంలో నాలుగు లెబర్ కోడ్‌లను తెచ్చి 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక హక్కులను కాలరాసే విధంగా నాటి బానిస వ్యవస్థను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా మలిచేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. నాటి 29 రకాల కార్మిక చట్టాలను తీసుకరావటానికి ఒక వైపు కార్మిక సంఘాలై జూలై 9న దేశవ్యాప్తంగాసార్వత్రిక సమ్మె సిద్ధమవుతుంటే రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ సర్కార్ కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి గురిచేసే విధంగా పనిగంటల్లో మార్పు చేసి 8 గంటల నుండి 10 గంటల వరకు కార్మికులు పనిచేయాలని కోరుతూ జిఓ 282 నోటిఫికేషన్ ఇవ్వటం మోదీ విధానాలకు కాంగ్రెస్ వత్తాసు పలకటమే అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ సర్కార్ పునరాలోచించి ఎనిమిది గంటల పని నుండి 10 గంటలు చేసే జీవో వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై కన్నెర్ర చేసి సన్నద్ధమవుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి గెలుపునకు ఉమ్మడిగా కార్యకర్తలందరు పనిచేయాలి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామ ఎంపిటిసి గెలుపుకై బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, కడవెండిఎంపిటిసిఇంచార్జ్ బస్వ మల్లేశం అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. మహిళా భృతి, వృద్ధాప్య పెన్షన్, నిరుద్యోగ భృతి, ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ, కళ్యాణలక్ష్మీ లో తులం బంగారం, దళిత బంధు రూ.12లక్షలు ఎందుకు ఇవ్వడం లేదో వెంటనే సమాధానం చెప్పాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్న ఎమ్మెల్యే తన జీతం ఖర్చు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి గాంధీ నాయక్, మాజీ ఎంపిపి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి రవి, సోమ నర్సయ్య, రాంసింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపల్లిలో కార్యకర్తల సమావేశం...** మండలంలోని గొల్లపల్లిలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏల సుందర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న, తండా నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, సైదులు, పరుశరాములు, పండు, ఉప్పలయ్య, యాదగిరి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట ఎస్ఐగా చాతరాజు ప్రశాంత్

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా ట్రైనీ విధులు పూర్తి చేసుకొని అక్కన్నపేట ఠాణా ఎస్సైగా చాతరాజు ప్రశాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏడాదిగా విధులు నిర్వర్తించిన ఎస్సై నరసింహంగారి విజయ్‌భాస్కర్ సిద్దిపేట ట్రాఫిక్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ చాతరాజు ప్రశాంత్ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలు,జూదం,గంజాయి,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అక్కన్నపేట మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది నూతనఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రభుత్వ ఉపాధ్యాయుడు గణేశ్ తమ ఇద్దరు పిల్లలను ప్రభుత్వం పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచాడు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి,ఎల్‌కెజి తరగతులలో తమ ఇద్దరు పిల్లలను సోమవారం జాయిన్ చేశారు. ఇతరులకు ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గణేశ్‌ను సిద్దిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజ ప్రభాకర్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు. గణేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్య గొప్పగా ఉందని,ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించుమని ఎన్నో పాఠశాలలు సంప్రదించినప్పటికీ ప్రభుత్వ విద్యకే ప్రాధాన్యతనిస్తూ ఈ పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు.

## ఒంటరి తనంతో యువకుడి మృతి...

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం పొందవపురం(బొగ్గులోనిబండ) గ్రామానికి చెందిన బైరి పర్షరాములు(29) ఒంటరి తనంతో మద్యం తాగుడుకు బానిసై మృతి చెందాడు. సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సిదిపేటలో ప్లంబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని,అతని తల్లిదండ్రులు చనిపోవడంతో అన్న స్వామితో కలిసి ఉంటున్నాడని కొద్ది రోజుల నుండి త్రాగుడుకు బానిసై ఒంటరి తనంతో బాధపడుతున్నాడన్నారు. తేది 01/07/2025 నాడు ప్లంబర్ పనికి వెళ్లివచ్చి తిని పడుకున్నాడని,మరుసటి రోజు లేచి చూసేసరికి పర్షరాములు కనిపించకపోవడంతో ఆరోజు నుండి బంధువులు వద్ద,గ్రామంలో వెతికిన ఆచూకీ లభించలేదన్నారు. 07/07/2025 సోమవారం నాడు మృతుని చిన్న నాన బైరి నర్సింలు వెతుకుతుండగా గ్రామంలోని బైరి శంకర్ వ్యవసాయ బావిలో శవం కనిపించడంతో గ్రామస్తుల సహాయంతో శవాన్ని బయటకు తీయగా చనిపోయింది పర్షరాములుగా గుర్తించారు. మృతుని అన్న స్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రయ్య కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

## జగదేవ్‌పూర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ ఎస్ఐ గా జే.కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ చంద్రమోహన్ సిద్దిపేటకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కృష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## చుక్క రమేష్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..

బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** చుక్క రమేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగజ్యోతి ఆరోపించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వలన ముగ్గురు బలిదానం కావడం జరిగిందని, దానితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందాలు అవినీతి అక్రమాలు చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అనర్హులకు ఇండ్లు ఇచ్చారని వార్త రాసిన జర్నలిస్టుపై భౌతిక దాడి చేయడం జరిగిందన్నారు. ప్రశ్నించిన యువకుల మీద కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సోషల్ మీడియా వారియర్స్ మీద వేదింపులకు గురి చేస్తున్నారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే 70 పైగా కేసులు కాంగ్రెస్ నాయకులు చేయించారని ఆమె ఆరోపించారు. ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు, పోలీసులు దాడులు చేసి వారి గుడిసెలను దగ్ధం చేయడం వంటివి జిల్లాలో జరుగుతున్నాయని ఆమె అన్నారు. అసలు ములుగు జిల్లాలో ప్రజాస్వామ్యం బతికే ఉందా లేదా తెలియడం లేదని అన్నారు. అదేవిధంగా చనిపోయిన చుక్క రమేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పక్కా ఇళ్లు, 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన యువకుడు చుక్క రమేష్‌ను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురి చేసి తప్పుడు కేసులు నమోదు చేస్తామని ఇబ్బంది చేసినందుకు గాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా ఇది అసలు ప్రజాస్వామ్యమా లేదా పోలీస్ రాజ్యమా ములుగు జిల్లాలో అనీతి అక్రమాల గురించి ప్రశ్నిస్తున్నందుకు మా నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మాజీ రెడ్‌కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకులకు ప్రయివేట్ సైన్యంలాగా పోలీసులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ములుగు జిల్లాలో 11 మందలాల్లో మా నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, మాజీ జడ్పీటిసి , వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్క రమేష్, లింగాల రమణారెడ్డి, జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ఘనంగా పీర్ల పండగ

ప్రజాపక్షం/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని పీర్ల పండుగ (మొహరం పండుగను )ఘనంగా జరుపుకున్నారు. మొహరం పండగ అంటేనే మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన పండగ అందుకే మన గ్రామాలలో హిందూ ,ముస్లీం అనే తేడా లేకుండా అందరూ సోదరా భావంతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా అదే విధంగా కుల మతాలకు అతీతంగా ఆయా గ్రామాల లో పీర్ల పండుగ ను ఘనంగా జరుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు కుల మతాలకతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం ఆ సైదుల ఆట పాటలతో మహిళలు ఆశన్న ఊషన్న పాటలు పాడుతూ ఆనందంగా ఆడి పాడారు. గ్రామంలో అందరూ ఆనందంతో ఈ పండుగను హిందూ ముస్లీం అనే తేడా లేకుండా సోదరా భావంతో జరుపుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా మొహర్రం వేడుకలు

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించి పీర్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లీం సోదరులు డప్పు చప్పుల్లతో, డీజే పాటలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకైన మొహర్రం వేడుకలను ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిమధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సరేందర్ రాథోడ్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సయ్య, గ్రామ పార్టీ ఇంచార్జి ప్రసాద్, ఫౌండేషన్ ప్రతినిధి యాసఫ్, రాజ్, వేణు, రాంబాబు, ఎల్లస్వామి, రామ్, సతీష్, సాయి గౌడ్, సింహాద్రి, యాదగిరి, లక్ష్మణ్, నరేష్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్వర్, శ్రీనివాస్, సోమన్న, యాకయ్య, నజర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:జనగామ పట్టణంలోని బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వయించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నెహ్రూ పార్కు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ పోకల జమున, సీనియర్ నాయకులు బండ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలోని అభివృద్ధి పనులు కుటుంటు పడ్డాయన్నారు. రోడ్లను సైతం శుభ్రం చేయడం లేదని మండిపడ్డారు. ఎక్కడి చెత్త అక్కడే ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఏడు మాసాలుగా మున్సిపల్ పాలక వర్గం లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వర్షాకాలం ప్రారంభం అయినా కాలువను శుభ్రం చేయడం లేదన్నారు. ప్రజలు రోగాల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవి, శ్రీశైలం, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి కొమురయ్య

### బిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

ప్రజాపక్షం/ నర్సంపేట :కార్మిక హక్కుల కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమించాలని బిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. నర్సంపేట పట్టణంలో కార్మిక ఉద్యమ నాయకుడు గుండెబోయిన కొమరయ్య సంతాప సభ బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన వాసవి కళ్యాణ మండపం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అనేక సమ్మెలు, పోరాటాలు నిర్వహించిన దాంట్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి కొమరయ్య అని, ఆయన జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమని, వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడం నిజమైన నివాళులన్నారు. ఈనెల9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకోవచ్చిందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎఫ్‌టియూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు హమాలి శ్రీనివాస్, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పొలడుగుల రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపల్లి మునీశ్వర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/వెంకటాపూర్ : కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యంతో ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేశ్ మృతికి నిరసనగా, ప్రశ్నించే గొంతుకలపై దాడులు, పాత్రికేయులపై భౌతిక దాడులకు వ్యతిరేకంగా శాంతియుత వాతావరణంలో నిరసన తెలిపేందుకు బయలు దేరేందుకు సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులను సోమవారం పోలీసులు ఉదయం 5 గంటలకు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన శాంతియుత నిరసనను పోలీసులు అడ్డుకొని నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఉదయం 10 గంటలకు తరలించి సాయంత్రం వరకు అక్కడే ఉంచారు. నాలుగు గంటలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమనీ. నియోజకవర్గంలో మంత్రి సీతక్క, వారి అనుచరులు చేస్తున్న ఆగడాలు శ్రుతి మించుతున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని హితవు చెప్పారు. ప్రశ్నించిన వారిని బెదిరించి, భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. బెదిరింపు రాజకీయాలు చేస్తే భయపడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గై అశోక్, సీనియర్ నాయకులు మల్ల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్ర భద్రయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :కేంద్రంలో బిజెపి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్ లతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ నల్ల కార్మిక చట్టాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, జోగబుచ్చయ్య కంపెటి రాజయ్యలు డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో వర్క్ షాప్, స్టోర్ లో ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని సార్వత్రిక సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. ఈ నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈనెల 9న జాతీయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు రాజ్ కుమార్, జోగబుచ్చయ్య పిలుపునిచ్చారు. అదేవిధంగా భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లో లలో ఈ నెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్లను జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

## కార్మికులకు అవగాహన సమావేశం



ప్రజాపక్షం/గణపురం:అఖిల భారత వాణిజ్య సంఘాల పిలుపు మేరకు జూలై 9న నిర్వహించనున్న జాతీయ స్థాయి సమ్మె నేపథ్యంలో గణపురం మండలంలోని కేటీకే ఓసీ శ్రీ ప్రాజెక్టులో రెండవ షిఫ్ట్ కార్మికులు ఉద్యోగులకు మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి ఆదరంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెకు కారణమైన 18 డిమాండ్లు సింగరేణికి సంబంధించని విషయాలు కావడంతో పాటు, ఈ అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం ఎస్సీ సీఎల్‌కు లేదని స్పష్టంగా తెలిపారు. సమ్మెలో పాల్గొనడం వల్ల జీతం నష్టం పాటు క్రమశిక్షణ లాంటి ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కార్మికులు, ఉద్యోగులకు వివరించారు. ఎస్సీ సీఎల్ మేనేజ్‌మెంట్ విడుదల చేసిన సమ్మె అవగాహన పోస్టర్ ను ఈ సందర్భంగా ఉద్యోగులకు వివరించి,విధుల్లో యథాతథంగా హాజరవ్వాలని సూచించారు. జూలై 9న జరగనున్న సమ్మె కారణంగా భూపాలపల్లి సింగరేణి ఏరియాకి సుమారుగా రూ1.84 కోట్లు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో మైన్ మేనేజర్లు శ్రీనివాస్, రాంబాబు, మధుసూదన్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని తెలిపారు.

## కోర్టు కేసులో గైర్హాజరు నిందుతుడి అరెస్టు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి కోర్టులో నమోదైన ఓ కేసుకు సంబంధించిన పేషీలకు గైర్హాజరు అవుతుండటంతో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి చెందిన జంగా రమేష్ రెడ్డి అనే వ్యక్తిని సోమవారం కాళేశ్వరం పోలీసులు అరెస్టు చేసి భూపాలపల్లి కోర్టులో హాజరు పరిచారు. భూపాలపల్లి కోర్టు నిందుతునికి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి తెలిపారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

ప్రజాపక్షం/నెక్కొండ:రైతు సంవత్సరం పరిష్కరించాలని ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తహసీల్దార్ వేముల రాజకుమార్ కి ఒక వినతి పత్రం సమర్పించారు పది డిమాండ్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవించాలని అధికారులను వారు కోరారు. కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు లిస్టు పంట రుణాలు ఇవ్వాలని రైతు భరోసా వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే పంట ప్రణాళిక స్కిల్ ప్రకారం పంట రుణాలు అందించాలి. 2 లక్షల రుణమాఫీ కాని రైతులకు ప్రత్యామ్నాయం చూపించాలని, భూభారతిలో వచ్చిన సంవత్సరాలను పరిష్కరిస్తూ రికార్డుల్లోకి ఎక్కించి భద్రపరచాలని, బహుళ జాతి కంపెనీల పురుగు మందుల ధరలను నివారించాలని, నాణ్యమైన విత్తనాలు ఎరువులు ప్రభుత్వం ఆధీనంలో అందించాలని, ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారికి గ్రామపంచాయతీలో ప్రత్యేకమైన ఛాంబర్ ఏర్పాటు చేయాలని, పోడు భూములు సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని, 50 సంవత్సరాలు నిండిన రైతులను గుర్తించి వారికి ప్రభుత్వం పెంచిన అందించాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో జల్లి బుచ్చయ్య ఉన్నారు.

## చలో ఇందిరా పార్క్ మహాధర్నా



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : ఈనెల 09న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. వరంగల్‌లోని రంగశాయిపేట యూపీహెచ్‌సి డాక్టర్ రమ్య కు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ఒక్క రోజు ధర్నా కు హాజరు కావాలన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రంగశాయిపేట అకౌంటెంట్ మృదుల, ఏఎన్‌ఎంలు విజయలక్ష్మి , మెడికల్ ఆఫీసర్ అసిస్టెంట్ రజిత తదితరులు పాల్గొన్నారు.